## ఊ..అంటే ట్రాన్స్‌ఫార్మర్లు కాలుతుండె..



పెద్దవంగర: గత ప్రభుత్వాల పాలనలో కరెంట్ సమస్యలు చెప్పాలంటే.. ఏడ్పు వస్తది. తక్కువ వోల్టేజీ ఉంటుండె. ఎప్పుడూ లోడ్ ఎక్కువై ట్రాన్స్‌ఫార్మర్లు కాలుతుండె. కరెంటోల్ల చుట్టూ రోజుల కొద్ది తిరిగితే కానీ వాటిని మంచిగ చేయ్యకపోతుండె. ఇలా ఏండ్ల కొద్ది బాధపడ్డం. ఎవుసమే ఇడిసి పెడుదామనుకున్నం. తెలంగాణ వచ్చినంక సీఎం కేసీఆర్ పుణ్యమాని నాణ్యమైన కరెంట్ అందుతుంది. కొత్తలైన్లు వచ్చినయి. ట్రాన్స్‌ఫార్మర్లు కూడా వచ్చినయి. 24గంటల ఉచిత విద్యుత్‌తో మా జీవితాలే మారిపోయినయి. ఇట్లా సంతోషంగా ఉన్నం. ఇప్పుడు వాడెవడో వచ్చి మీకు 3 గంటల కరెంట్ ఇస్తాం..10హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలని అంటే.. అది అయ్యేపనికాదు. మళ్ల కేసీఆర్ ప్రభుత్వమే రావాలి.. వస్తది..

*–తోట శంకరయ్య, రైతు, పోచారం గ్రామం*

## ధరణి పోతే దళారుల రాజ్యమే..



డోర్నకల్ : ధరణిని తీసేస్తే మళ్లీ దళారుల రాజ్యం వస్తది. రైతుల మధ్య చిచ్చు పెట్టేందుకు కాంగ్రెస్ నాయకులు కుటిల ప్రయత్నాలు చేస్తున్నరు. గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు రైతుల భూములకు రక్షణ లేకుండా పోయింది. పటేల్, పట్వారీ వ్యవస్థలు, లంచాలతో రైతుల విసిగిపోయిండ్లు. ఏ పని కావాలన్నా ఏండ్ల తరబడి అధికారులు, ఆఫీసుల సుట్టూ తిరగాల్సి వస్తది. ధరణి రద్దు చేయాలని కాంగ్రెస్ నాయకులు మాట్లాడడం సిగ్గుచేటు. కాంగ్రెసోళ్లను తరిమి కొట్టాలి. పచ్చని కుటుంబంలో చిచ్చుపెడుతున్న కాంగ్రెస్‌ను నమ్మొద్దు. సీఎం కేసీఆర్ ధరణి పోర్టల్ పెట్టి రైతులకు భూమిపై హక్కు కల్పించిండు. రైతు పక్షపాతి సీఎం కేసీఆర్ మళ్లీ గెలుస్తారు.

*–టీ వీరస్వామి, రైతు, మన్నెగూడెం*





బీల్యాతండాలో ప్రచారం నిర్వహిస్తున్న దేవేందర్, నాయకులు

## అభివృద్ధిని చూసి ఓటేయండి

నర్సింహులపేట: నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేసి డీఎస్ రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మైదం దేవేందర్ అన్నారు. శుక్రవారం రూప్లాతండా గ్రామ పంచాయతీ పరిధి బీల్యాతండా, పుసలితండాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్‌ను ఆదరిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యమని, అనేక పథకాలు అమలు చేసి సబ్బండ వర్గాలకు లబ్ధి చేకూర్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో వరుసగా మూడోసారి గెలిచి అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని చెప్పారు. వైస్‌ఎంపీపీ జాటోత్ దేవేందర్, లక్ష్మణ్, హచ్చునాయక్, శ్రీను, శంకర్, బిచ్చు ఉన్నారు.



బొడ్రాయి తండాలో ప్రచారం చేస్తున్న సర్పంచ్ గమ్మిరాజు, నాయకులు

## అభివృద్ధి, సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి

డోర్నకల్, నవంబర్ 24: పదేళ్లలో రాష్ట్రంలో చేసిన అభివృద్ధి, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే సీఎం కేసీఆర్, డోర్నకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్‌ను గెలిపిస్తాయని బొడ్రాయితండా సర్పంచ్ తేజావత్ గమ్మిరాజు అన్నారు. శుక్రవారం తండాలో మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే రెడ్యానాయక్‌తోనే నియోజకవర్గంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాయన్నారు. గిరిజన తండాలను గ్రామ పంచాయతీలు చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ తేజావత్ భాస్కర్, నాయకులు తేజావత్ రాజునాయక్, బానోత్ వెంకన్న, భాషా, బానోత్ రాంబాబు, తేజావత్ భిక్షం, సురేశ్, జామ్లా పాల్గొన్నారు.

### *బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు*

కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై గొల్లచర్ల గ్రామానికి చెందిన వార్డు సభ్యుడు చెరుకుపల్లి శ్రీను, ఎస్ఎంసీ చైర్మన్ కిన్నెర వీరన్న, గూడూరు భిక్షం శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి పార్టీ మండల అధ్యక్షుడు నున్న రమణ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటుందని, కలిసి కట్టుగా పని చేసి కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యా నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని సూచించారు. సర్పంచ్ చేరెడ్డి సమ్మిరెడ్డి, ఉపసర్పంచ్ గొడుగు సురేశ్, పార్టీ గ్రామ అధ్యక్షుడు నిమ్మనగొట్టు నాగభూషణం, పీఏసీఎస్ చైర్మన్ భిక్షంరెడ్డి, మాజీ జడ్పీటీసీ గొర్ల సత్తిరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు కళ్లెపు సతీశ్ కుమార్ పాల్గొన్నారు.



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న రమణ

## జోరుగా బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం

- నియోజకవర్గంలో గడప గడపకూ వెళ్లి ఓటు అభ్యర్థన
- మ్యానిఫెస్టోలోని పథకాలు, ఈవీఎంలపై ప్రజలకు అవగాహన
- పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు

నర్సింహులపేట, నవంబర్ 24: ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ శ్రేణులు ప్రచార జోరును పెంచారు. గడప గడపకూ వెళ్లి ఆప్యాయంగా పలకరిస్తూ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తున్నారు. మ్యానిఫెస్టో, ఈవీఎంలపై గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పిస్తూ ముందుకు సాగుతున్నారు. ఈ నేపథ్యంలో పల్లె, పట్టణాల్లో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలకు బ్రహ్మరథం పడుతున్నారు. శుక్రవారం నర్సింహులపేట మండల కేంద్రంతోపాటు పెద్దనాగారం, కొమ్ములవంచ, పడమటిగూడెం, తదితర గ్రామాల్లో పార్టీ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్‌తోనే ప్రజాసంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి సాధ్యమైతదని, కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్రామాలు, తండాలను అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ డోర్నకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్‌ను గెలించాలన్నారు. మ్యానిఫెస్టోను వివరిస్తూ మోడల్ ఈవీఎంపై అవగాహన కల్పించారు. నాయకులు, ప్రజాప్రతినిధులు, యాదగిరిరెడ్డి, దేవేందర్, దామోదర్‌రెడ్డి, మధురెడ్డి, సంజీవరెడ్డి, రామతార, సత్తయ్య, వెంక న్న, రమేశ్‌రెడ్డి, శ్రీశైలం, అనిల్, రామన్న, వెంకటేశ్వర్లు, ప్రభాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సురేశ్, గౌస్, విక్రమ్ పాల్గొన్నారు.

***దంతాలపల్లిలో గడప గడపకూ..***

దంతాలపల్లి: డోర్నకల్ బీఆర్ఎస్ అభ్యర్థి డీఎస్ రెడ్యానాయక్ గెలుపును కోరుతూ శుక్రవారం దాట్ల గ్రామంలో పీఏసీఎస్ చైర్మన్ సంపెట రాము, కుమ్మరికుంట్లలో సోషల్ మీడియా అధ్యక్షుడు రామకృష్ణ, గున్నెపల్లిలో మధుకర్‌రెడ్డి, రామనుజపురంలో రైతుబంధు సమితి కోఆర్డినేటర్ మల్లారెడ్డి, దంతాలపల్లి యూత్ అధ్యక్షుడు కిశోర్, మహిళ అధ్యక్షురాలు గిర్వాణి, ఉపాధ్యక్షుడు సోమేశ్వర్, ఆగపేటలో జిల్లా నాయకుడు గౌతమ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

***'రెడ్యా' గెలుపు ఖాయం***

చిన్నగూడూరు: అసెంబ్లీ ఎన్నికల్లో రెడ్యానాయక్ గెలుపు ఖాయమని మెజార్టీయే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని మైనార్టీ నాయకుడు లతీఫ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వల్లూరి వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంతో పాటు పగిడిపల్లి, జయ్యారం గ్రామాల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని విస్తృత ప్రచారం చేశారు. నియోకవర్గ అభివృద్ధి రెడ్యాతోనే సాధ్యమని, ప్రభుత్వ సంక్షేమ పథకాలే గెలిపిస్తాయన్నారు. సాహెదా బేగం, కోఆప్షన్ సభ్యుడు కైరుణ్ హుస్సేన్,ఆదాం, యూత్ అధ్యక్షుడు దుండి మురళి, ధారాసింగ్, చెన్నయ్య, వెంకటేష్, ఉపేందర్, నర్సయ్య, అనిల్, కిరణ్ ఉన్నారు.

***సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయం***

డోర్నకల్: బీఆర్ఎస్ ప్రభుత్వంలో సబ్బండ వర్గాలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఉయ్యాలవాడ ఎంపీటీసీ నున్న మల్లికార్జున్ అన్నారు. శుక్రవారం రాత్రి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు గుండి నాగేశ్వరరావు, నాయకులు నున్న జగన్, బాబు, లక్ష్మణ్ రావు, నర్సింమారావు, ఉపేందర్ పాల్గొన్నారు.



చిన్నగూడూరు: జయ్యారంలో ప్రచారం చేస్తున్న మైనార్టీ నాయకులు



దంతాలపల్లి: కుమ్మరికుంట్లలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



నర్సింహులపేట: కౌలస్యదేవిపల్లిలో ఓటు అభ్యర్థిస్తున్న సర్పంచ్ రామతార, నాయకులు



నర్సింహులపేట: కొమ్ములవంచలో కరపత్రాలు పంచుతున్న బీఆర్ఎస్ శ్రేణులు



డోర్నకల్: ఉయ్యాలవాడలో ప్రచారం చేస్తున్న ఎంపీటీసీ మల్లికార్జున్

## తండాలను జీపీలుగా చేసింది కేసీఆరే



గుండెపూడిలో గిరిజనులతో కలిసి మాట్లాడుతున్న ఎంపీపీ అరుణ, జడ్పీటీసీ శారద

మరిపెడ: రాష్ట్రంలో గిరిజన తండాలు, గూడేలను గ్రామ పంచాయతీలుగా చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని ఎంపీపీ గుగులోత్ అరుణా రాంబాబు, జడ్పీటీసీ తేజావత్ శారదా రవీంద్రనాయక్ అన్నారు. శుక్రవారం తానంచర్ల, గుండెపూడి, గిరిపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ సుభిక్షమైన పాలనలోనే అన్ని వర్గాల్లో సంతోషం నెలకొందన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలన్నారు.

***'రెడ్యా'తోనే మున్సిపాలిటీ అభివృద్ధి***

డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్‌తోనే మున్సిపాలిటీ అభివృద్ధి చెందిందని మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోత్ సింధూరాకుమారి అన్నారు. శుక్రవారం 12వ వార్డులో ఇంటింటా విస్తృత ప్రచారం నిర్వహించారు. రూ.150 కోట్లతో మున్సిపాలిటీలో సుస్థిరమైన ప్రగతి పనులు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. కారు గుర్తుకు ఓటేసి అభివృద్ధికి అండగా నిలవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, కౌన్సిలర్లు బయ్య చిన్నభిక్షం, కేసముద్రం మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంట్ల మహిపాల్ రెడ్డి, ముదిరెడ్డి వీరారెడ్డి, ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు భిక్షం, మీరా హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



12వ వార్డులో కరపత్రాలు పంచుతూ ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ సింధూరాకుమారి, నాయకులు